
# నారాయణపేటకు
# 4 వరుసల రహదారి..

## రూ.230 కోట్లతో నిర్మాణం.. ఆ ప్రాంతాలకు మహర్దశ



**నారాయణపేట నవంబర్ 17 నవభూమి ప్రతినిధి:** తెలంగాణలో రోడ్ల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టిన రేవంత్ రెడ్డి సర్కార్.. అవసరమైన ప్రాంతాల్లో రహదారులను విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే.. నారాయణపేట జిల్లా కేంద్రానికి 4 వరుసల రహదారిని నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కోస్గీ మండలం నుంచి నారాణయణపేట మార్గం ఉన్న రెండు వరుసల రహదారిని 4 వరుసలుగా విస్తరించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ.230 కోట్లతో 56 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ చేపట్టనున్నారు.తెలంగాణలో రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ రెడ్డి సర్కార్.. రాష్ట్రంలో అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ చేపడుతోంది. ఇప్పటికే ఆయా మార్గాల్లో రహదారుల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇప్పుడు మరో మార్గంలోని రహదారి విస్తరణకు సిద్ధమైంది. రోడ్లు, రవాణా సౌకర్యం బాగుంటేనే.. ఆ ప్రాంతం అభివృద్ధి వేగంగా జరుగుతుందని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది. ఈ క్రమంలోనే.. గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే.. నారాయణపేట జిల్లా అభివృద్ధిపై కూడా సర్కార్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే.. నారాయణపేట పట్టణాభివృద్ధిసంస్థ (నుడా)ను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా.. ఇప్పుడు నారాయణపేటకు 4 వరుసల రహదారిని కూడా ఏర్పాటు చేయబోతున్నారు.
కోస్గి మండలం నర్జఖాన్‌పేట నుంచి నారా యణపేట మార్గాన్ని నాలుగు వరుసల రహదారిగా రూపొందించేందుకు ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇప్పటివరకు రెండు వరుసలు ఉన్న ఈ రోడ్డును రూ.230 కోట్లతో 56 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఈ రోడ్డు విస్తరణ పూర్తయితే.. ఆ ప్రాంతంలో అభివృద్ధితో పాటు స్థానికులకు ప్రయోజను కూడా చేకూరనుంది. అంతేకాకుండా.. ముఖ్యంగా ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కోస్గి, గుండుమల్, మద్దూరు మండలాల మీదుగా నారాయణపేటకు వెళ్లడంతో జిల్లాలో ఇదో ప్రధాన రహదారిగా రూపుదిద్దుకోనుంది. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా.. దోరేపల్లి, క్యాతన్‌పల్లి, బాపన్‌పల్లి గ్రామాల్లో రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఇరువైపులా డ్రైనేజీ కాలువలు కూడా నిర్మించనున్నారు. డివైజర్లలో అందమైన చెట్లు, విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి రహదారిని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రాణాళికలు సిద్ధంగా చేశారు. రోడ్డు మధ్య నుంచి 35 అడుగుల వెడల్పు పెరుగుతుంది. రెండు వైపులా 70 అడుగులు విస్తరించనుంది. కొన్ని చోట్ల విపరీతమైన మలుపులు ఉండగా.. వాటిని సరిచేస్తూ.. రోడ్డును విస్తరించనున్నారు.
అయితే.. అయ్యావారిపల్లి సేజ్జ్ సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే.. ఈ రోడ్డు విస్తరణ జరిగితే.. ఈ ప్రమాదాలు తగ్గుతాయని స్థానికులు ఆంకాంక్షిస్తున్నారు. కాగా.. సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రానికి దీటుగా ఈ రహదారిని సుందరీకరిస్తూ విస్తరిస్తామని నారాయణపేట ఆర్అండ్‌బీ డీఈ రాములు తెలిపారు. ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని.. ప్రభుత్వానికి పంపిస్తున్నామని చెప్పుకొచ్చారు.



నవభూమి
వరంగల్
అనుబంధం
18 నవంబర్,2024 సోమవారం పేజీలు:5
www.epaper.navabhoomi.in

# గ్రూప్ -3 పరీక్షలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి





**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 17 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 3 రాత పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పటిష్ఠ చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల్లో సరళిని మరియు భద్రతను పరిశీలించేందుకు మహర్షి విద్యాలయంలో, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను జిల్లా ఎస్పీ పరిశీలించారు.పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.


**అన్నీ కీలక ప్రాంతాల్లో తనిఖీలు:**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పరీక్షా కేంద్రాలు మాత్రమే కాకుండా బస్టాండ్, ఎఫ్ ఆర్ ఓ సెంటర్, రైల్వే స్టేషన్, నెహ్రు సెంటర్, తొర్రూర్ బస్ స్టాండ్ వంటి ముఖ్య ప్రదేశాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆర్ ఐ అడ్మిన్ జె.అనిల్ ఆధ్వర్యంలో బాంబ్ డిస్‌పోజల్ టీం సభ్యులు అంజయ్య, రాజు, కృష్ణ, యాకయ్య పాల్గొన్నారు. ప్రతి ప్రదేశంలో నిశిత తనిఖీలు జరుపగా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించలేదని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాం. పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా కొనసాగించేందుకు పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు విజయవంతమయ్యాయి అని అన్నారు.
ఈ చర్యలు పరీక్షల నిర్వహణ సజావుగా సాగేందుకు దోహదం చేయగా, అధికారులు పరీక్ష కేంద్రాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టారు.



## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు: ఎడవెల్లి సోమ మల్లయ్య

**పాలకుర్తి నవభూమి నవంబర్ (17):** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కులస్తుడు జంపాల మహేందర్ గత సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, (రిటైర్డ్) డా. గద్దల యాకసోమయ్య, డా. మార్గం లక్ష్మీ నారాయణ, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు,





ఎడవెల్లి సోమ మల్లయ్య స్పందించి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు..ఈ కార్యక్రమాలలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలో పద్మశాలి కులస్తుడు పెద్దూరి అశోక్ గత సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం

ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక శ్రీధర్, గాదెపాక రాములు, యాటల ప్రేమ్జిత్, జంపాల కృష్ణ, ముక్కెర సోమయ్య , జంపాల సోమేశ్వర్, మృతుల కుటుంబసభ్యులు పెద్దూరి ఆనంద్, పెద్దూరి రమేష్, పెద్దూరి ఆదిత్య, పెద్దూరి అభిజ్ఞ, పెద్దూరి మంగ, జంపాల సోమయ్య, వీరమ్మ, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాను విజయవంతం చేయాలి



తొర్రూరు: నవంబర్ 17 నవభూమి: రాష్ట్రంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో చేపడుతున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు ధరావత్ జై సింగ్ నాయక్, మాలోతు కాలు నాయక్, పెద్ద వంగర మండలం గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు గుగులోత్ పటేల్ నాయక్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం లో ఫార్మా పరిశ్రమలను ఏర్పాటు చేయడం కోసం అక్కడ రైతులతో వారి అంగీకారం తీసుకోకుండా రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఒత్తిడి చేస్తూ అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి జైలుకు పంపించడం జరిగిందని అన్నారు. గిరిజన రైతులు, యువకులు అక్కడ జరుగుతున్న అన్యాయానికి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోగా, ప్రభుత్వ అధికారులపై దాడి చేశారని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని అన్నారు. గిరిజన ప్రజలకు న్యాయం జరిగేంత వరకు ధర్నాలు, ర్యాలీలు , రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమానికి రెండు మండలాల నుండి గిరిజనులు రైతులు భారీ సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల, పట్టణ అధ్యక్షులు జాటోత్ స్వామి, గుగులోతు రమేష్, కౌన్సిలర్ గుగులోత్ శంకర్, మాజీ సర్పంచులు బానోత్ శ్రీను, లకావత్ యాకుబ్, ధరావత్ భీమా నాయక్, జాటోత్ విజయభాస్కర్, బాలు నాయక్, భోజ్యా నాయక్, మాలోత్ శీను, జాటోతు రాము, ధరావత్ నవీన్, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



తొర్రూరు నవంబర్ 17 నవభూమి: తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని ముదిరాజ్ మత్స్యకారులు నవంబర్ 21న ఒక పండుగలాగా వేడుకలను జరుపుకోవాలని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ముదిరాజులు ఈనెల 21 న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ బిడ్డ ముదిరాజ్ జెండా ఎగరవేసి ఐక్యత చాటుకోవాలని పిలుపునిచ్చారు. అభయ హస్తం లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో మొదటి అంశం అయిన బీసీ రిజర్వేషన్ పై ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ -ఏ కి మార్చాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్- లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ దానికి తగ్గట్టుగా నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ కు మూడు వేల కోట్లు కేటాయించాలని కోరారు.తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ కు ఎన్నికలు నిర్వహించాలని, పాలక మండలి ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ ఆధారంగా చెరువు కట్టలపై ముదిరాజు ముత్తరాశి తెనుగు గంగపుత్ర బెస్త గుండ్ల తెల్లగా కులాలకు మాత్రమే చెరువు కట్టలపై హక్కులు ఉండే విధంగా చట్టం తేవాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మదిరాజుల కొరకు ప్రత్యేక నిధులు ఏర్పాటుచేస్తే వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతాయని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముదిరాజులు ఎంతో మేలు జరుగుతుందని వారు ఆశిస్తున్న సమయంలో వారి ఆశలు నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్ర మూర్తి, ఉపాధ్యక్షులు నారాయణ, సోమయ్య, కొండ వెంకన్న, మడిపల్లి సొసైటీ అధ్యక్షులు కాగితం యాకయ్య, చెర్లపాలెం సొసైటీ ప్రధాన కార్యదర్శి పులుగుజ్జ మహేష్, రామచంద్రు, పూర్ణ, సొసైటీ అధ్యక్షులు గోపాల్, ప్రసాద్, గుర్తూరు ముదిరాజ్ అధ్యక్షులు బోయిని సాంబయ్య, గంట వెంకన్న, వెంకట్, వెలికట్ట సొసైటీ బాధితులు ప్రవీన్, చింతలపల్లి కుంట రమేష్, వెంకటాపురం సొసైటీ అధ్యక్షులు బల్ల ప్రభాకర్, హరిపిరాల పులిగుజ్జ రవి, పత్తేపురం సొసైటీ అధ్యక్షులు గంట నాగన్న, వెంకన్న, పెద్ద వంగర ఇంచార్జి దయాకర్, కొండ వెంకన్న పాల్గొన్నారు.

# సన్నవడ్లకు బోనస్ రూ.500 చెల్లింపు



బిజినేపల్లి నవంబర్ 17 నవభూమి: సన్నవడ్లకు కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు బోనస్ రూ.500 ప్రభుత్వం చెల్లించనున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మండలంలోని మంగనూర్, లట్టుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి తనిఖీ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన 48 గంటల్లో నగదును ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం పరిశీలించి నిబంధనలకు లోబడి కొనుగోలు సాఫీగా సాగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేం ద్రాల్లో రైతులకు అవసరమైన టార్పాలిన్‌లు అందు బాటులో ఉంచాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారుల దృష్టికి తీసుకరావాలని ఆదేశించారు. అనంత రం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలిం చారు. కార్యక్రమంలో డీఎస్పీ బీ శ్రీనివాస్, సీఐ కనకయ్య, ఎస్ఐ కె.శ్రీనివాసులు, నాయబ్ తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కతలప్ప, సీడీపీవో తదితరులు ఉన్నారు.

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి



తొర్రూరు నవంబర్ 17 నవభూమి: ఈనెల 19 హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని, ఈ సభకు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పిలుపునిచ్చారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకొని డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తి కానున్న సందర్భంగా విజయోత్స సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు చేశారని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రూ. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం సహాయంతో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు పెంపు,రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు వేలకోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళల సంక్షేమం కోసం మహిళ స్వయం సహాయ సంఘాలకు వడ్డీలేని వేలకోట్ల రూపాయల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. సీఎం సభకు కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోతరాజుల పునః ప్రతిష్ట కార్యక్రమంలో బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు



పాలకుర్తి నవభూమి నవంబర్ (17): జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయంలో పోతరాజుల పునః ప్రతిష్ట కార్యక్రమంలో బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు.

## భయం.. భయంగా.. మూడు గ్రామాల వాసులు



కోస్గి, నవంబర్ 17 నవభూమి: దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి ఈనెల 11వ తేదీన వచ్చిన కలెక్టర్, అధికారులపై రైతులు దాడి చేసిన సంఘట న రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మా రింది. తర్వాత దాడికి పాల్పడ్డారం టూ పలువురి అక్రమంగా అరెస్టు చే సి రిమాండ్‌కు తరలించారు. శనివా రం మరో నలుగురిని అదుపులోకి తీ సుకొన్నారు.లగచర్లకు చెందిన నీ రటి సాయిలు, నీరటి అంజయ్య, మ దరప్పు, రోటిబండ తండాకు పాలు పోసేందుకు వెళ్లిన పులిచర్లకుంట తం డాకు చెందిన రూప్లాయక్‌ను పోలీసు లు అరెస్టు చేశారు. పోలీసుల పహారా ఇంకా కొనసాగుతున్నది. అయితే ల గచర్లతోపాటు రోటిబండ తండా, పు లిచర్లకుంట తండా వాసులు ఎప్పు డేం జరుగుతుందోనని జంకుతున్నా రు. వరుస అరెస్టులతో ఆందోళన చెం దుతున్నారు. పోలీసులు మమ్మల్ని చంపినా భూములు మాత్రం ఇవ్వమని తెగేసి చెబుతున్నారు. భయం.. భయం మధ్య జీవిస్తున్నారు.

## పలు శుభ కార్యాలయాల్లో

# శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు

**కాటారం నవంబర్ 17 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు పలు వివాహాలలో పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వదించారు.వివరాల్లోకి వెళ్తే కాటారం మండల కేంద్రము లోనీ గారెపల్లి లో గల ఎల్ జి గార్డెన్స్ లో ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షఫీ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసాడు.బిఎల్ఎం గార్డెన్స్ లో సంతోషం శ్రావణ్ కుమార్-మాధవి వేడుకల్లో పాల్గొన్నారు.అలాగే ఆదివారంపేట గ్రామములో ఆత్కూరి అనూష-సాగర్ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దామెరకుంట లో నగునూరి పోచయ్య గౌడ్ కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్నాడు. గుండ్రాత్ పల్లి లో ఆకుదారి సరస్వతి - రాజేందర్ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశాడు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.













# వన్యప్రాణి అలుగులపై వేటగాళ్ల కన్ను



**అచ్చంపేట నవంబర్ 17 నవభూమి:**నల్లమలలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టు అటవీ ప్రాంతంలో వన్యప్రాణి అలుగుల వేట సంచలనంగా మారింది. అటవీ ప్రాంతం నుంచి అలుగును పట్టుకొని హైదరాబాద్‌కు తరలిస్తున్న ముఠాను అటవీశాఖ అధికారులు పట్టుకొని విచారిస్తున్నారు. నల్లమలలో కూడా అలుగులు ఉన్నట్లు ఈ సంఘటన ద్వారా బయటపడింది. ఈ ప్రాంతంలో మొదటిసారి ఇప్పుడే అలుగుల వేట బయటకు వచ్చింది. అలుగు ముఠా నల్లమలలో పాగా వేసినట్లు వెల్లడైంది. వీటిని వేటాడి విక్రయించి సులభంగా డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో విక్రయించేందుకు తీసుకెళు తున్న అలుగును వారి నుంచి అటవీశాఖ అధికారులు ప్రాణాలతో కాపాడారు. నాగర్‌కర్నూల్ జిల్లా పదర మం డలం పెట్రల్‌చేను, మద్దిమడుగు, పిల్లిగుండ్లుకు చెందిన చెంచు లు, ఉడిమిళ్లకు చెందిన యాదవ్, జడ్చర్లకు చెందిన ఒకరు, హైదరాబాద్‌కు చెందిన మరొకరిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. స్థానికులు కలిసి హైదరాబాద్‌కు చెందిన వ్యా పారస్తుడితో నల్లమల నుంచి అలుగులు సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలు వరకు జడ్చర్ల వ్యక్తిద్వారా హైదరాబాద్‌కు విక్రయించేందుకు మాట్లాడినట్లు తెలిసింది. వీరి గుట్టు గురించి హైదరాబాద్‌లోని అటవీశాఖ ఇంటెలిజెన్స్ అధికారులకు సమాచారం అందగా.. వెంటనే స్థానిక ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం శ్రీశైలం-హైదరాబాద్ రోడ్డు మార్గమధ్యం లో ఉన్న హాజీపూర్ చౌరస్తా వద్దకు పట్టుకున్న అలుగును తీసుకొని రాష్ట్ర రాజధానికి చెందిన వ్యక్తికి అప్పగించేందుకు ముఠా సభ్యులు వచ్చారు. అప్పటికే నిఘా ఉంచిన అధికారులు పట్టుకున్నారు. మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకోగా.. మరో ఇ ద్దరు పరారీలో ఉన్నట్లు తెలిసింది. అలుగును ప్రాణాలతో కాపాడారు. పట్టుబడిన వారిని మన్ననూర్‌లో అటవీశాఖ కార్యాలయంలో విచారిస్తున్నారు. విచారణలో ముఠా సభ్యులు పొంతనలేని సమాధానాలు ఇస్తున్ననట్లు సమాచారం. పాంగోలియన్ అని కూడా పిలిచే అలుగు ముంగీసను పోలి ఉంటుంది. వీటి పెంకులను చైనా, ఇతర దేశాల్లో మెడిసిన్ తయారీకి ఉపయోగిస్తారని తెలిసింది. పొలుసులను బుల్లెట్ ఫ్రూఫ్ జాకెట్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక మందుల తయారీలో ఉపయోగిస్తారట.

## ఎబివి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్3పరీక్షను పరిశీలించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమిప్రతినిధి నవంబర్(17):**జిల్లాలోని ఏ. బి. వి. జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం సంద ర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కనక రాజును ఏర్పాట్లపై మౌలిక వసతుల కల్పన లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగానిర్వహించాలన్నారు. పరీక్షకేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తు వులకు అనుమతించకూడదని అభ్యర్థుల ను క్షుణ్ణంగా పరిశీలించినఅనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలాచూడాలన్నారు. పరీక్షల నిర్వహణ సజావుగా ప్రశాంతంగా నిర్వహిం చాల న్నారు.మొదటి రోజు జరిగిన పరీక్ష కి 5446మందిఅభ్యర్థులకుగాను3 107 మంది హాజరయ్యారు కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపి రామ్, చీఫ్ సూపరింటెండెంట్ కనకరాజు, తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటకు మాజీ మంత్రి ఆశీర్వాదం...!

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి నవంబర్ 17:**పాలకుర్తి మండల కేంద్రంలోని మల్లంపల్లి గ్రామ యువజన నాయకుడు దయ్యాల అనిల్-కవితల వివాహం శనివారం జరగగా, ఆదివారం వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి %డ% ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మల్లంపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న, నాయకులు భానోత్ మహేందర్ నాయక్, లకావత్ నాగరాజు, ఎడవెల్లి రమేష్, మల్లేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## బిసి పోస్ట్ మెట్రిక్2 కళాశాల హాస్టల్లో ఆట పోటీలను ప్రారంభించిన అధికారి రవీందర్

### బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి.రవీందర్



**జనగామ నవభూమి ప్రతినిధినవనవంబర్ (17)** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషనర్ ఆదేశాలమేరకు జనగామ జిల్లా అధికారి బి.రవీందర్ముఖ్య అతిథులుగా హాజరైశనివారం పోస్ట్ మెట్రిక్2 కళాశాలహాస్టల్లో విద్యార్థుల అట పోటీలను ప్రారంభించారు.ఈకార్యక్రమంలోవసతి గృహ సంక్షేమ అధికారి మహ్మద్మొహిన్ విద్యార్థులు పాల్గొన్నారు.